GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా


T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 212 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం : మార్చి 14-2024 | పేజీలు : 3

## సిఏఏ ప్రమాదకరం : ఢిల్లీ సిఎం కేజ్రీవాల్



**టీ మీడియా, మార్చి 13, న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం అమలుచేయబూనుకున్న పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) ప్రమాదకరం అని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ బుధవారం మోడీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ చట్టం అమలు చేయడం వల్ల స్వాతంత్ర్యానంతరం జరిగిన దానికంటే ఇప్పుడు ఎక్కువ వలసలు జరుగుతాయని కేజ్రీవాల్ అన్నారు. సిఏఏ వల్ల శాంతిభద్రతలు కుప్పకూలుతాయని, దొంగతనాలు, దోపిడీలు అత్యాచారాలు పెరుగుతాయని ఢిల్లీ సిఎం పేర్కొన్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వంటి దేశాల నుండి భారత్‌కు వలస వచ్చిన మైనారిటీలకు పౌరసత్వం ఇస్తామని కేంద్రం సిఏఏ చట్టం చేసింది. భారత్ చాలా పేద దేశం. మనం ఇతర దేశాల నుండి వచ్చే వలసదారుల కోసం తలుపు తెరిచి వారిని ఆహ్వానిస్తే.. వారిని ఎక్కడ స్థిరంగా ఉంచుతాము? అని ఈ సందర్భంగా కేజ్రీవాల్ కేంద్రాన్ని ప్రశ్నించారు.




## ఏపీలో వైసీపీ విముక్త రాష్ట్రం కోసం పొత్తులు

### - టీడీపీ అధినేత నారా చంద్రబాబు

**టీ మీడియా, మార్చి 13, అమరావతి :** రాష్ట్రాన్ని వైసీపీ నుంచి విముక్తి , రాష్ట్ర భవిష్యత్తు కోసం అంతా రాజీపడ్డామని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు వెల్లడించారు. బుధవారం విజయవాడలోని ఉండవల్లి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కలలకు రెక్కలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, జనసేనలతో పొత్తులు సమాజ హితం కోసమే తప్ప స్వార్థం కోసం కాదు. కలిసి నూతన ఒరవడి సృష్టించాలనే పొత్తు పెట్టుకున్నాం. ప్రజలకు మేలు జరగాలంటే అధికార మార్పు అవసరమని ఆయన అన్నారు.ప్రజల కోసమే రాజ్యాధికారం తప్ప. మా కోసం కాదని, ప్రజలు గెలవాలంటే వైసీపీ ఓడితీరాలని పేర్కొన్నారు. యువత భవిష్యత్ అంధకారం కావద్దనుకుంటే ఆలోచించాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం రానంతవరకు భవిష్యత్ అంధకారంలోకి పోతుందని తెలిపారు. వైసీపీ విముక్త ఏపీ ఏర్పడాలనే లక్ష్యం కోసం పవన్ నిలబడ్డారని కొనియాడారు. వైఎస్ జగన్ విధ్వంసం వల్ల రాష్ట్రంలో ఏ వ్యవస్థా సక్రమంగా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ పదేళ్ల అధికారంలో ఉందని, రాబోయే రోజుల్లో మళ్లీ బీజేపీకే అవకాశం ఉన్నాయని, రాష్ట్రాభివృద్ధి జరగాలంటే కేంద్ర సహకారం ఎంతో అవసరమని అన్నారు. ప్రధాని చెబుతున్న 2047 భారత్ వికాసిత్ జరిగి తీరుతుందని ధీమాను వ్యక్తం చేశారు. ఎప్పుడు లేనంత తక్కువగా సీట్లు తీసుకున్నారని జనసేన, బీజేపీ నాయకులను రెచ్చగొట్టి విధ్వంసానికి యత్నిస్తున్నారని మండిపడ్డారు. నేను కూడా ఎలాంటి భేషాజాలకు పోకుండా కుల, మతాలకు అతీతంగా ఏకైక రాష్ట్రపునర్నిర్మాణం కోసం కట్టుబడి రాబోయే ఎన్నికలు పనిచేస్తామని అన్నారు

## తెలంగాణలో డబుల్ డిజిట్ డ్రీమ్స్..

### రెండంకెల స్కోర్ కోసం పార్టీల వ్యూహం..



**టీ మీడియా, మార్చి 13,హైదరాబాద్:** సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ త్వరలోనే వచ్చేస్తోంది. ఏపీలో ఎంపీతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. తెలంగాణలో మాత్రం 17 పార్లమెంటు స్థానాలకు ఎలక్షన్ జరగనుంది. ఈ 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో త్రికోణ పోటీ గట్టిగానే ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు పార్టీలు డబుల్ డిజిట్ [illegible] గెలుస్తామంటున్నాయి. ఇప్పటికే ఈ మూడు పార్టీల మధ్య డైలాగ్ వార్ దుమ్ము రేపుతోంది. సత్తా పే సవాళ్లు పేలుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలు టార్గెట్‌గా తెలంగాణ గట్టుపైన డబుల్ డిజిట్‌పై దృష్టి సారించాయి బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్..2019లో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 3, బీజేపీ 4, %వీక్మీవీ% 1 స్థానాలను చేజిక్కించుకున్నాయి. ఇప్పుడు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మూడు డబుల్ డిజిట్‌పై గురి పెట్టాయి. ఇస్ బార్.. చార్ సౌ పార్.. మిషన్ 400 ప్లస్ లక్ష్యంగా కమలదళం వ్యూహాలకు పదను పెడుతోంది .దక్షిణాదిపై ముఖ్యంగా తెలంగాణ మీద బీజేపీ హైకమాండ్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 4 ఎంపీ స్థానాలను గెలుచుకుంది. ఈసారి తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో 12 సీట్లు బీజేపీ గెలుచుకోవడం ఖాయమన్నారు అమిత్ షా.2019 ఎన్నికల్లో కాంగ్రెస్ మూడు ఎంపీ స్థానాలు చేజిక్కించుకుంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాలు గెలవాలనేది కాంగ్రెస్ టార్గెట్. అంటే అదనంగా 11 స్థానాలపై గురి పెట్టింది. అధికారంలో ఉన్న పార్టీ.. అందులోనూ రేవంత్ లాంటి నాయకుడు సీఎం సీట్లో ఉన్నసమయంలో అధిష్టానానికి ఆశలు గట్టిగానే ఉంటాయి.

ఇక లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమైంది .బి ఆర్ ఎస్ గత ఎన్నికల్లో 9 ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న బి ఆర్ ఎస్ ఇప్పుడు డబుల్ డిజిట్ పక్కా అంటోంది.అయితే 2024 ఎన్నికలు టార్గెట్‌గా కాంగ్రెస్– బీఆర్ఎస్ మధ్య ఇప్పటికే సవాళ్లు ఓ రేంజ్‌లో రీసౌండ్ ఇచ్చాయి. రా చూస్కుందాం అంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యలకు ఘాటుగానే రియాక్ట్ అయ్యారు కేటీఆర్.డబుల్ గేమ్స్ అంటే ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పటి నుంచి మరో లెక్క. తెలంగాణలో రెండంకెల స్కోరు కొడితే ఆ పార్టీ ఆధిపత్యం వచ్చే ఐదేళ్ల కొనసాగు తుందనేది పక్కా..

## సోదరుడితో అన్ని సంబంధాలు తెంచుకున్నా..

### - పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ



**టీ మీడియా, మార్చి 13, కోల్‌కతా:** తన సోదరుడు బాబూన్ బెనర్జీతో అన్ని సంబంధాలు తెంచుకున్నట్లు పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ తెలిపారు. ఇక ఆయనకు నచ్చింది చేసుకోవచ్చని చెప్పారు. అలాగే తన తమ్ముడికి బీజేపీతో సంబంధాలున్నాయని మమతా బెనర్జీ ఆరోపించారు. 'నేను, నా కుటుంబం బాబూన్‌తో అన్ని సంబంధాలు తెంచుకున్నాం' అని మీడియాతో అన్నారు. ప్రతి ఎన్నికల ముందు ఆయన ఏదో ఒక సమస్య సృష్టిస్తాడని ఆమె విమర్శించారు. 'నేను అత్యాశపరులను ఇష్టపడను. వంశపారంపర్య రాజకీయాలను నమ్మను. కాబట్టి అతడికి (ప్రసూన్ బెనర్జీ)కి ఎన్నికల్లో టికెట్ ఇస్తా. అందుకే బాబూన్‌ను తిరస్కరించా. సోదరుడితో అన్ని సంబంధాలు తెంచుకోవాలని నిర్ణయించుకున్నా' అని అన్నారు.కాగా, లోక్‌సభ ఎన్నికల్లో హౌరా స్థానం నుంచి పోటీ చేసేందుకు సిట్టింగ్ ఎంపీ ప్రసూన్ బెనర్జీకి మరోసారి టికెట్ ఇస్తామని టీఎంసీ ప్రకటించింది. సీఎం మమతా బెనర్జీ సోదరుడు బాబూన్ బెనర్జీ దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ స్థానం నుంచి టికెట్ ఆశించిన ఆయన ఈ ఎంపిక పట్ల సంతోషంగా లేనని చెప్పారు. చాలా మంది సమర్థులైన అభ్యర్థులను పార్టీ పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రసూన్ తనకు చేసిన అవమానాన్ని ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. అలాగే హౌరా లోక్‌సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని వెల్లడించారు. కొందరు బీజేపీ నేతలతో తనకు పరిచయం ఉన్నప్పటికీ ఆ పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు.


## నాలుగేండ్లకు పైగా సీఏఏను ఎందుకు అమలు చేయలేదు..?



### - కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్

**టీ మీడియా, మార్చి 13, న్యూఢిల్లీ :** నాలుగేండ్లకు పైగా సీఏఏను కేంద్రం ఎందుకు అమలు చేయలేదని, లోక్‌సభ ఎన్నికలకు నెల ముందుగా నోటిఫికేషన్ జారీ చేయడమేంటని పాలక బీజేపీని కాంగ్రెస్ నిలదీసింది. మతం ప్రాతిపదికన పౌరసత్వం రాజ్యాంగ వ్యతిరేకమని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. తాము రైతులు, యువత, మహిళ, కార్మికుల సమస్యలను లేవనెత్తుతున్నామని, మరి బీజేపీ అంశాలేమిటని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీ అంశాలేంటని, పదేండ్లుగా వివిధ వర్గాలకు జరిగిన అన్యాయంపై ఆయన మాట్లాడరని అన్నారు. బీజేపీకి కేవలం ఈ ఎన్నికల్లో ఒకే ఒక ఆయుధం ఉందని, అదే మత ప్రాతిపదికన ప్రజలను చీల్చడమని ఆరోపించారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్, అమృత్ కాల్ అంటూ ప్రజలను కలల్లో ముంచెత్తుతున్నారని జైరాం రమేష్ మండిపడ్డారు. ఇక సీఏఏ అమలుపై కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయడంపై కాంగ్రెస్ సహా ఇండియా విపక్ష కూటమి భాగస్వామ్య పక్షాలు కేంద్రంపై విరుచుకుపడ్డాయి. తాము సీఏఏను అమలుచేయబోమని తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు తేల్చిచెప్పాయి. తాము సీఏఏకు వ్యతిరేకమని, మతం ఆధారంగా పౌరసత్వం ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని, తాము సీఏఏను సుప్రీంకోర్టులోనూ సవాల్ చేస్తామని జైరాం రమేష్ స్పష్టం చేశారు.

## 1.26 లక్షల కోట్ల విలువైన సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన



**టీ మీడియా, మార్చి, 13, న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం 1.26 లక్షల కోట్ల విలువైన మూడు సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. 'ఇండియాస్ టేకేడ్ చిప్స్ ఫర్ విక్షిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మోడీ ఈ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'యువత ఉజ్వల భవిష్యత్తు దిశగా మేము అడుగులు వేస్తున్నాము' అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టులు మూడింట్లో రెండు గుజరాత్‌లోనూ, ఒకటి అస్సాంల్లోనూ నెలకొల్పనున్నారు. ప్రధాని శంకుస్థాపన చేసిన సెమీ కండక్టర్ ప్రాజెక్టులు గుజరాత్‌లోని ధోలేరా స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (డిఎస్ఐఆర్)లో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ సౌకర్యం, గుజరాత్‌లోని సనంద్‌లోని అవుట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ ఏర్పాటు చేయనుంది. అలాగే అస్సాంలోని మోరిగావ్‌లో అవుట్‌సోర్డ్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ యూనిట్‌లను నెలకొల్పనుంది.కేంద్ర ప్రభుత్వం గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్ జిల్లా ధోలేరా ప్రాంతంలో సుమారు వంద ఎకరాల విస్తీర్ణంలో స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్‌గా తీర్చిదిద్దేలా నడుం బిగించింది. ఈ వంద ఎకరాల్లో ఆయా సంస్థ సెమీ కండక్టర్ యూనిట్‌లను ఏర్పాటు చేయొచ్చు. దీనిద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించొచ్చని కేంద్రం అంచనా..

### 91 వేల కోట్లతో టాటా :

ఇప్పటికే గ్రీన్‌ఫీల్డ్ ప్రాంతంలో దేశంలోనే తొలి సెమీ కండక్టర్ ఫ్యాబ్రికేషన్ (ఫ్యాబ్) సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (టీఈపిఎల్) సిద్ధమైంది. రూ. 91 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ సౌకర్యాలు సెమీ కండక్టర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. భారత్ సైతం సెమీ కండక్టర్ విభాగంలో రాణించడమే కాదు.. వేలాది మందికి ఉపాధిని కల్పిస్తాయి. ఎలక్ట్రానిక్స్, టెలికాం మొదలైన సంబంధిత రంగాలలో ఉపాధి కలగనుంది.

## 22,217 ఎలక్టోరల్ బాండ్లను జారీ చేశాం : ఎస్బీఐ




**టీ మీడియా, మార్చి 13, న్యూఢిల్లీ:** ఎలక్టోరల్ బాండ్ల పై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటన చేసింది. 2019 నుంచి 2024 వరకు సుమారు 22,217 ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసినట్లు ఎస్బీఐ తెలిపింది. దీంట్లో ఇప్పటికే 22,030 బాండ్లను రిడీమ్ చేశారని ఎస్బీఐ వెల్లడించింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎస్బీఐని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. బాండ్ల కేసులో ఇవాళ ఎస్బీఐ అఫిడవిట్ దాఖలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘానికి బాండ్లపై డేటాను సమర్పించినట్లు కోర్టుకు ఎస్బీఐ తెలిపింది. ఈసీకి పెన్‌డ్రైవ్‌లో ఆ సమాచారాన్ని చేరవేసినట్లు ఎస్బీఐ చెప్పింది. రెండు పీడీఎఫ్ ఫైళ్ల రూపంలో పాస్‌వర్డ్ ప్రొటెక్షన్‌తో ఇచ్చినట్లు ఎస్బీఐ పేర్కొన్నది. 2019 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీ వరకు 22,217 ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసినట్లు ఎస్బీఐ తెలిపింది.

## బలపరీక్షలో నెగ్గిన హర్యానా కొత్త సీఎం




**టీ మీడియా, మార్చి 13, చండీఘడ్:** హర్యానా సీఎం నాయాబ్ సింగ్ సైనీ రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో నెగ్గారు. మూజువాణీ ఓటు ద్వారా విశ్వాస తీర్మానాన్ని ఆమోదించారు. మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామాతో.. అనూహ్య రీతిలో సైనీ సీఎం బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే బుధవారం ప్రత్యేకంగా సమావేశమైన అసెంబ్లీలో ఆయన బలపరీక్ష ఎదుర్కొన్నారు. పార్టీ ఇచ్చిన విప్‌ను ఉల్లంఘించి కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీ చేరుకున్నారు. అయితే విశ్వాస పరీక్ష మొదలైన తర్వాత ఆ ఎమ్మెల్యేలు హౌజ్ నుంచి వెళ్లిపోయారు. ప్రతిపక్ష నేత భూపిందర్ హూడా, కాంగ్రెస్ ఎమ్మెల్యే బీబీ బత్రాలు సభను గంట పాటు వాయిదా వేయాలని కోరారు. రాష్ట్రంలో అస్థిరత్వం ఉందని, రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే రఘువీర్ కడియన్ తెలిపారు. విశ్వాస పరీక్షపై సీక్రెట్ బ్యాలెట్ కావాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల తరుణంలో.. అనూహ్య పరిణామాల నేపథ్యంలో హర్యానా మాజీ సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్ తన పదవికి మంగళవారం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత నూతన సిఎంగా నాయబ్ సింగ్ సైనీని బిజెపి ప్రకటించింది. మంగళవారం సాయంత్రం హర్యానా కొత్త ముఖ్యమంత్రి సైనీతో ఆ రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణస్వీకారం చేయించారు. దీంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని సైనీ గవర్నర్‌కు లేఖ రాశారు.కాగా, మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్న హర్యానాలో బిజెపికి 41 సీట్లు ఉన్నాయి. వీటితోపాటు హర్యానా లోక్‌హిత్ పార్టీ ఎమ్మెల్యే గోపాల్, ఆరుగురు స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతు కూడా సైనీ ప్రభుత్వానికి ఉంది.

## ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**టీ మీడియా, మార్చి 13, ఉత్తరాఖండ్:** వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఇటీవలే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ బిల్లుకు తాజాగా రాష్ట్రపతి ఆమోదం లభించింది. ఉత్తరాఖండ్ యూనిఫాం సివిల్ కోడ్ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం సంతకం చేశారు. రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. ఇప్పటికే యూసీసీ బిల్లును ఆమోదించిన ఏకైక రాష్ట్రంగా నిలిచిన ఉత్తరాఖండ్.. తాజాగా రాష్ట్రపతి ఆమోదంతో స్వాతంత్ర్యం తర్వాత ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా కూడా నిలిచింది. ఇక పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పటి నుంచి గోవాలో ఉమ్మడి పౌరస్మృతి అమల్లో ఉంది.


## అణు యుద్ధానికి రెఢీగా ఉన్నాం

### - రష్యా అధ్యక్షుడు పుతిన్



**టీ మీడియా, మార్చి 13, మాస్కో:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పశ్చిమ దేశాలకు వార్నింగ్ ఇచ్చాడు. సాంకేతికంగా తాము అణ్వాయుధ యుద్ధానికి రెఢీగా ఉన్నామన్నారు. ఒకవేళ ఉక్రెయిన్‌కు అమెరికా తమ దళాలను పంపిస్తే, యుద్ధం మరింత జఠిలం అవుతుందని అన్నారు. అణ్వాయుధం వాడాల్సిన పరిస్థితి లేదు కానీ, మిలిటరీ కోణంలో ఆలోచిస్తే తాము రెఢీ ఉన్నామని తెలిపారు. రోసియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఒకవేళ అమెరికా న్యూక్లియర్ టెస్టింగ్ చేపడితే, అప్పుడు తాము కూడా ఆ పరీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధంలో మానవ హనన ఆయుధాలను ఇప్పటి వరకు వినియోగించలేదని పుతిన్ స్పష్టం చేశారు. అణ్వాయుధాలు ఉన్నాయని, కానీ వాటి వినియోగించేందుకు కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయన్నారు. రష్యా సార్వభౌమత్వానికి ఏదైనా ప్రమాదం వాటిల్లితే అప్పుడు వెపన్స్ వాడుతామని ఆయన తెలిపారు. తమ వ్యూహాల్లో అన్నీ ఉన్నాయని, వాటినేమీ మార్చలేదన్నారు.

## రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో కీలక వ్యక్తి అరెస్టు




**టీ మీడియా, మార్చి 13, బెంగళూరు:** రామేశ్వరం కెఫే బాంబు పేలుడు కేసులో కీలక వ్యక్తిని జాతీయ దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. బుధవారం కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో కస్టడీలోకి తీసుకున్నట్లు ఎన్ఐఏ అధికారి తెలిపారు. నిందితుణ్ని షబ్బీర్‌గా గుర్తించారు. ప్రస్తుతం రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ అరెస్టుపై ఎన్ఐఏ అధికారిక ప్రకటన చేయలేదు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తికి ఇతను సహకరించినట్లు సమాచారం. ఈ నెల ఒకటో తేదీన బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న రామేశ్వరం కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడ్డారు. ఈ కేసును కర్ణాటక హోంశాఖ ఎన్ఐఏకు అప్పగించింది. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి చిత్రాలను విడుదల చేశారు. అతని ఆచూకీ చెప్పిన వారికి రూ.10 లక్షల నగదు రివార్డును ఎన్ఐఏ ప్రకటించింది. ఈ కేసులో నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే తొలి అరెస్టు చేశారు.

## 25 లక్షలు కోసం డిమాండ్

### - 4 గురు ప్రాణాలు తీసిన రిపోర్టర్లు అరెస్ట్




**టీ మీడియా, మార్చి 13, టంగుటూరు** (తెలంగాణ )రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టంగుటూరు గ్రామంలో ముగ్గురు కొడుకులను హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకున్న ఘటనలో అసలు కారణాలను పోలీసులు వెల్లడించారు. మృతుడు నీరటి రవి భార్య శ్రీలత ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా దర్యాప్తు చేయగా నీరటి రవి అనే వ్యక్తిని ఐదుగురు రిపోర్టర్లు ఒక హోమ్ గార్డ్ 25 లక్షలు కావాలని బెదిరించి డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేయగా తన ముగ్గురు కొడుకులను చంపి తాను కూడా ఉరి వేసుకున్నాడు.పోలీసులు నలుగురి మృతికి కారకులైన వారిని పోలీసులు గుర్తించగా వీరిలో ఐదుగురు విలేఖరులు కాగా . ఒక హోం గార్డు. ఇతరులు ఉన్నారు.తిరుపతి రావు ఎ బి ఎన్,మంగలి శ్రీనివాస్ ఆంధ్రజ్యోతి, కురుమ శ్రీనివాస్ ఈనాడు, వడ్డే మహేష్ – నమస్తేతెలంగాణ. సిరిపురం శ్రీనివాస్ రెడ్డి – వార్త. సంకే ప్రవీణ్ కుమార్ – సాక్షి,ఆలూరు రాజు. మనీలా రామకృష్ణలని పోలీసులు తెలిపారు

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే - తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, మార్చి 13, వనపర్తి బ్యూరో :** పెబ్బేరు మండలం తోమాలపల్లి నుంచి కొత్తకోట వెళ్తుండగా జాతీయ రహదారి 44 రాయినిపేట స్టేజి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న దృశ్యాన్ని చూసి వెంటనే తన కాన్వాయిని ఆపి సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. ఈ ప్రమాదంలో కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన నరసింహ (45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా రమేష్ అనే యువకుడికి కాలు విరిగింది. కాలు విరిగిన బాధితున్ని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని బంధువులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఆయన ఆసుపత్రి వర్గాలకు సమాచారం అందించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ప్రమాదానికి జరిగిన కారణాలను ఆయన తెలుసుకోగా అప్పరాల గ్రామానికి చెందిన నరసింహ కుటుంబంతో సహా వనపర్తి మండలం నాగవరం గ్రామంలో బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా రాయినిపేట బస్ స్టాప్ వద్దకు రాగానే తాను ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బస్ షెల్టర్ ను ఢీకొనడంతో నరసింహ అక్కడికక్కడే మృతి చెందాడని బంధువులు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.


## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సిఏఏ ఎన్ఆర్సి ని రద్దు చేయాలి

### - జాన్ వెస్లీ, జబ్బార్




**టీ మీడియా, మార్చి 13, వనపర్తి బ్యూరో :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సిఏఏ ఎన్ఆర్సి ని రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి జబ్బార్ డిమాండ్ చేశారు. అమరచింత మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లోబుధవారం నాడు జరిగిన సిపిఎం వనపర్తి జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ప్రసంగిస్తూ. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఉద్దేశంతో ఎటువంటి చర్చ లేకుండా ఆగమేఘాల మీద తీసుకొచ్చిన సిఏఏ ఎన్ఆర్సి ని రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదని అన్నారు. దేశంలో క్రిస్టియన్ మైనార్టీల మీద బీజేపీ కి ఉన్న వ్యతిరేకతలో సిఏఏ ఎన్ఆర్సి ద్వారా అనగదొక్కాలని కుట్ర కు బిజెపి తెరలేపిందని దీంతో దేశంలో విద్వే శాలను రెచ్చగొట్టే సాంప్రదాయానికి బిజెపి శ్రీకారం చుట్టిందని ఎద్దేవా చేశారు. ఢిల్లీ లొ సరిహద్దులో రైతులు కనీస మద్దతు ధర స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే బ్రిటిష్ కాలం కంటే క్రూరమైనటువంటి నిర్బంధాలను రైతులపై ప్రయోగిస్తున్నారని విమర్శించారు. రైతులపై డ్రోన్ కెమెరా ల ద్వారా బాష్ప వాయువులను ప్రయోగిస్తూ రైతులను దేశద్రోహులుగా చూపించే కుట్ర జరుగుతున్నదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను మెచ్చుకున్న బిజెపి స్వామినాథన్ కు ఆయన ఇచ్చిన సలహాలను మాత్రం పాటించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎలక్ట్రోరల్ బాండ్లను బిజెపి సేకరించి ఆ యొక్క దాటాను సుప్రీంకోర్టుకు అందజేయడంలో విఫలమైన ఎస్బిఐ చైర్మన్ వెంటనే తొలగించాలని ఎలక్ట్రోలల్ బాండ్లపై సిబిఐ విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు సూచించిన విధంగా ఆ బాండ్లను వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. దేశంలో అధికారంలోకొస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న బిజెపి హామీ నీటి మూటగానే మారిందని ఎద్దేవ చేశారు. విదేశీ బ్యాంకులో ము లుగుతున్న నల్లధనాన్ని వెలికితీసి దేశ ప్రజల ప్రతి అకౌంటులో 15 లక్షల రూపాయలు నగదు జమ చేస్తామన్న బిజెపి ఎలక్ట్రోరల్ బాండ్ల ద్వారా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెట్టింపు చేసే హామీని నిలబెట్టుకోవాలని. ప్రతి మహిళా అకౌంట్లో వేస్తానన్న 2500 నగదును వెంటనే జమ చేయాలని సూచించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరుతో%ఉ% 200 యూనిట్ల ఉచిత కరెంటును అమలుకు ఆటంకంగా మారిందని ఇ నేపథ్యంలో ప్రజలందరికీ జీరో బిల్లులు ఇచ్చే విధంగా ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి లేఖ రాసి పక్క అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి.మేకల ఆంజనేయులు, లక్ష్మి, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## 'కలలకు రెక్కలు' పథకం ప్రారంభించిన టీడీపీ అధినేత చంద్రబాబు



**టీ మీడియా, మార్చి 13, అమరావతి:** అమరావతిలో పేద విద్యార్థినుల ఉన్నత విద్యకు రుణ సౌకర్యం కల్పించేలా టీడీపీ చేయూతను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. కలలకు రెక్కల పథకంలో భాగంగా విద్యార్థినులతో రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..' మహిళలకు ఆస్తి హక్కు కల్పించామన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు.. ద్వాక్రా సంఘాలను ప్రవేశ పెట్టాం.. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాం.. మేనిఫెస్టోలో మహాశక్తి కార్యక్రమం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మహాశక్తి కార్యక్రమంలో భాగంగా తల్లికి వందనం పేరుతో ఏడాదికి రూ. 20 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంత మంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దీపం పథకం పేరుతో ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. 18-59 మధ్య వయస్సున్న మహిళలకు ఏడాదికి రూ. 18 వేలు ఇవ్వనున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఇంటింటికి మంచి నీటి కుళాయిలు అందిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. ఇవన్నీ మహిళల కోసం ప్రవేశ పెట్టాం.. ఇప్పుడు విద్యార్థినుల కోసం కలలకు రెక్కలు పేరుతో మరో పథకం ప్రవేశపెట్టాం.. పేద విద్యార్థినులు కలల సాకారం చేసుకోవాలంటే ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయి.. విద్యార్థినుల ఉన్నత చదువుల కోసం బ్యాంక్ లోన్లు తీసుకునేలా మేం సహకరిస్తామన్నారు. విద్యార్థినులు తీసుకునే రుణాలకు వడ్డీ ప్రభుత్వమే కడుతుంది.. యువత విదేశాల్లో సెటిల్ అయ్యేలా ఐటీని ప్రోత్సహించాం.. ఐటీ వల్ల ఓటర్లందరూ విదేశాలకు వెళ్లిపోతున్నాయని నన్ను విమర్శిస్తారు అని ఆయన పేర్కొన్నారు. ఓటర్లు విదేశాలకు వెళ్లడం వల్ల రాజకీయంగా నష్టపోతున్నామని అనేవారు.. నేను నష్టపోయినా ఫర్వాలేదు.. తెలుగు జాతి బాగుపడింది.. అదే నాకు సంతృప్తి' అని చంద్రబాబు చెప్పారు.

## లేవల్ కెనాల్ కు మార్గం సుగమనం



**టీ మీడియా, మార్చి 13, వనపర్తి బ్యూరో :** మక్తల్ నియోజకవర్గం సంగం బండ అడ్డుగా ఉన్న బండను తొలగించేందుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. సంగం బండ లో లెవెల్ కెనాల్ అడ్డుగా ఉన్న బండను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో 2014 నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు ఈ సమస్యను పరిష్కరించి లేదని బాధితులకు వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో పెండింగ్ లో ఉన్న 12 కోట్ల రూపాయలు10.07 ముంపు బాధితులకు అకౌంట్లో జమ చేయించాం 18 ఏండ్లుగా లో లేవల్ కెనాల్ అడ్డుగా ఉన్న బండరాయి తొలగింపునకు మార్గం సుగమయింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. ప్రశాంత్ రెడ్డి, నారాయణపేట డిసిసిబి. పోలీస్ చంద్రశేఖర్, ఎండి రహమతుల్లా, రైచూర్ పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, తులసిరాజ్ యాదవ్, మొగిలి గంగాధర్ గౌడ్, చాపత్త శ్రీనివాసులు, రామ లక్ష్మారెడ్డి, ఎస్టిడి శ్రీనివాసులు, వివిధ ప్రాంతాల చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పొన్నం



**టీ మీడియా, మార్చి 13, సిద్దిపేట :** ఎన్నికలకు ముందు రాజకీయాలు.. ఎన్నికల తరువాత రాజకీయాలు లేవని అభివృద్ధి పనులు చేపడుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలో 18.50 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుస్నాబాద్‌లో తాగు నీటి కోసమే 3.5 కోట్లు మంజూరు చేశామన్నారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులూ ఉన్న మా దృష్టికి తీసుకురావాలని హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మిక్కిలినేని మనుదీప్ చౌదరి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆకుల రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ



**టీ మీడియా, మార్చి 13, గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గంలో అధునాతన సౌకర్యాలతో 350 పడకల ఆసుపత్రి నిర్మాణానికి బుధవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి సుద్దిల శ్రీధర్ బాబు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ తో కలిసి భూమిపూజ చేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అవిశ్రాంత కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గానికి రావలసిన నిధుల విషయంలో పట్టు వదలని విక్రమార్కుడిలా వ్యవహరిస్తున్నారని, ఈ ఆసుపత్రి నిర్మాణం అనుమతుల గురించి అటు ప్రభుత్వ శాఖను, ఇటు సంబంధిత అధికారులను పూర్తిస్థాయి స్థాయిలో అనుమతులు లభించేలా అన్ని విధాలుగా అనుమతులు పొంది తప్పకుండా ఆస్పత్రి నిర్మాణానికి భూమి పూజ చేయాలని, పట్టుబట్టి నన్ను ఇక్కడికి రప్పించిన నిబద్ధత గల వ్యక్తి మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ త్వరలోనే హైదరాబాద్ తరహాలో రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు ఛాయాశక్తుల కృషి చేస్తున్నాడని అలాగే ఇక్కడ ఆర్ ఎఫ్ సి ఎల్లో ఎన్టిపిసి లో సింగరేణిలో ఎన్ వై శాతం స్థానిక యువతకే ఉద్యోగ అవకాశాలు అందేలా త్వరలోనే కార్యాచరణ రూపొందించబోతున్నామని, ఇక్కడ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా చిన్న మధ్య సూక్ష్మ తరహా పరిశ్రమలు ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని, ఇప్పటికే ఈ ఆస్పత్రి నిర్మాణం ఎప్పుడో పూర్తి కావాలని గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్ల నిధులను మళ్లించి జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం కొనసాగించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విషం కక్కుతున్న వైనం మనం చూస్తూ ఉన్నామని తెలిపారు. ఇవాళ యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం ఉన్నన్ని రోజులు టిఆర్ఎస్ కాదు కదా ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని అడ్డుకోలేరని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. మెడికల్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ హిమబిందు మాట్లాడుతూ 350 పడకల ఆసుపత్రి నిర్మాణం అధునాతన వైద్య సదుపాయాలతో నిర్మాణం కాబోతున్నదని ఎం.ఆర్.ఐ, సిటీ స్కాన్ లాంటి రిపోర్టుల కోసం కరీంనగర్ హైదరాబాదు లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం భవిష్యత్తులో ఉండబోదని అన్ని అధునాతన సౌకర్యాలు ఇక్కడ ఏర్పాటు అవుతున్నాయని, ఇప్పటికే ఎన్నో వందల మందికి వైద్య సదుపాయాలు అందిస్తున్నామని, అలాగే పెండింగ్లో ఉన్న యూరాలజీ, నెఫ్రాలజీ పలు శాఖలకు సంబంధించిన వైద్య అధికారులను రిక్రూట్మెంట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని మీరు ప్రత్యేక చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న సంబంధిత వైద్యాధికారులను రిక్రూట్మెంట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని, మీరు ప్రత్యేక చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న సంబంధిత వైద్యాధికారుల నియమిస్తే అన్ని రకాల వైద్య సదుపాయాలు మన నగరం గోదావరిఖనిలోనే ఏర్పడబోతున్నాయని, ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మినిస్టర్తో పాటు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు, సింగరేణి అధికారులు, మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కార్పొరేటర్లు, ఫ్లోర్ లీడర్లు, ప్రముఖ నాయకులు ఆయా విభాగాల అధ్యక్షులు, సిబ్బంది, మేడికో విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ లో చదివి 10 జిపిఏ సాధించిన ప్రతి విద్యార్థి కి లక్ష రూపాయలు

### - దాసరి ఉష




**టీ మీడియా, మార్చి 13, ఓదెల :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం దాసరి పద్మా హన్మయ్య జడ్పీహెచ్ఎస్ కనాగర్తి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎర్ర రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దాసరి పద్మా హన్మయ్యా ఫౌండేషన్ ఛైర్మెన్ దాసరి ఉషా, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. దాసరి పద్మా హన్మయ్యా జడ్పీహెచ్ఎస్ లో చదివి 10 జిపిఏ సాధించిన ప్రతి విద్యార్థి కి ఒక లక్ష నగదు బహుమతి ఇస్తున్నట్టు తెలిపారు. పిల్లలు ఈ అవకాశాన్ని సద్విని చేసుకొని, పూర్తి ఉత్తీర్ణత సాధించాలని, కోరుకుంటున్నాం అని ఫౌండేషన్ చైర్మన్ దాసర ఉష, తెలిపారు.


## ఉపాధి కూలీలకు పెండింగ్ కూలీ డబ్బులు చెల్లించాలి

### - మేకల ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి



**టీ మీడియా, మార్చి 13, వనపర్తి బ్యూరో :** మదనాపూర్ మండలం అజ్జకోలు గ్రామంలో ఉపాధి పనుల ప్రదేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, సంఘం నాయకులు చెన్నయ్య, సత్యనారాయణ., ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు మొగిలి, జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ.. కూలీల సమస్యలు తెలుసుకొంటూ అజ్జకోలు ఉపాధి కూలీలకు గత సంవత్సరం పెండింగ్ కూలీ డబ్బులు చెల్లించాలి, వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రతి జాబ్ కార్డుకు 200 రోజుల కూలీ ఇవ్వాలని, 272.రూపాయల నుంచి 600. రూపాయలకు కూలీ పెంచాలని పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. 7 వారాలు పనిచేసినా ఇప్పటికి కూలీ డబ్బులు అజ్జకోలు గ్రామ ఉపాధి కూలీలకు రాలేదు. పెండింగ్ కూలీ డబ్బులు ఇవ్వకుంటే మదనాపూర్ మండల కేంద్రం వరకు ఆందోళన కు సిద్ధం కావలసివస్తుంది అని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్వతి, శిల్ప, వినోద్, పద్మ,పారిజాత, కురుమూర్తి, కె మనెం, గడం వెంకటేష్, మహేశ్వరి, రంచెద్రమ,అలివెల, సుంతని. రాముళ్ళమ్మ, సంజమ్మా తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసిన - యువనాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్



**టీ మీడియా, మార్చి 13, వనపర్తి బ్యూరో :** కదుకుంట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన మిద్దె వసంత గత రెండు నెలలుగా బ్లడ్, యూరిన్ ఇన్ఫెక్షన్, స్కిన్ ఎలర్జీ వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ మరణించడం జరిగింది. తనకు సంతానం ఒక కుమారుడు అయినా మిద్దె క్రాంతి కుమార్ వయసు 7 సంవత్సరాలు తను 3వ తరగతి సరస్వతి శిశు మందిర్ లోని విద్యాభ్యాసం చేస్తున్నాడు. ఈ విషయాన్ని కదుకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ గజ్జల గోవర్ధన్, నవ భారత్ యూత్ అధ్యక్షుడు విష్ణు, సభ్యులు శివ యాదవ్ , నితిన్,శివ కుమార్ సాగర్, నరేష్, కృష్ణ కుమార్, భాస్కర్ వనపర్తి జిల్లా యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియపర్చగా వెంటనే స్పందించి క్రాంతి కుమార్ కుటుంబానికి ఎల్లపుడు అండగా ఉంటానని 5,000/- రూపాయలను, క్వింటల్ బియ్యని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీమ్ ఎస్ప్వై సభ్యులు -సదుర్ల వినోద్ కుమార్, సురేష్ నాయుడు, శివ నాయుడు, యాదగిరి యాదవ్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

## అభయ హస్తం ఆర్థిక సాయం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే - తూడి మేఘా రెడ్డి



**టీ మీడియా, మార్చి 13, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో 21 వ వార్డులో నందిమల్ల నారమ్మ మరణించడం జరిగింది. ఆ వార్డు కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే మరణించిన కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ బాబు, టిపిసిసి కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, బాలస్వామి, సురేష్ అందరు కలిసి మరణించిన నందిమల్ల నారమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.

## లిటిల్ స్టార్స్ హైస్కూల్లో వైజ్ఞానిక సదస్సు విజయవంతం

### - ట్రస్మా నాయకులు గంగవరం రామకృష్ణారెడ్డి




**టీ మీడియా, మార్చి 13, వనపర్తి బ్యూరో :** పానగల్ మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామంలో ఉన్న లిటిల్ స్టార్ హై స్కూల్ లో బుధవారం సైన్స్ నా ఊపిరి అనే అంశంపై వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వనపర్తి జిల్లా ట్రస్మ నాయకులు గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మనం విజ్ఞానవంతం కావాలంటే, మనలో ఉన్న అజ్ఞానాన్ని విడిచి పెట్టాలని, సైన్స్ అనేది నేడు మానవాళికి ఎంతో ప్రయోజనకరంగా మారిందని మానవాళి శతాబ్దాల తరబడి మూఢనమ్మకాల వల్ల ఎంతో నష్టపోయామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి విజ్ఞాన దర్శని రాష్ట్ర అధ్యక్షులు టి. రమేష్ ప్రధానోపాన్యాసకులుగా హాజరై ఉపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్సును ప్రేమించాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు.తరగతి గదినుండే ప్రయోగాలు ప్రారంభించాలని, రానున్న కాలంలో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను మటుమాయం చేయాలని, విజ్ఞాన వంతమైన సమాజ నిర్మాణం కోసం సైనికులుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు జితేందర్ మాట్లాడుతూ దేన్ని గుడ్డిగా నమ్మొద్దని, పరిశీలన శక్తిని పెంచుకోవాలని అన్నారు. జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు డప్పు స్వామి, ప్రముఖ కళాకారుడు పాము నాగులు, దళిత ఉద్యమ నాయకులు మీసాల రాము ప్రముఖ గాయకులు, బండారు కుర్మయ్య, తమ ఆటపాటలతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎం శేఖర్ యాదవ్, కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు, ఆదమ రాజు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. విజ్ఞాన దర్శిని నాయకులు ఆధమ రాజు ప్రదర్శించిన మ్యాజిక్స్ విద్యార్థులని ఎంతగానో ఆలోచింపజేశాయి.

## మత్స్య అవతారంలో యాదగిరి లక్ష్మీ నారసింహుడు



**టీ మీడియా, మార్చి 13, యాదాద్రి భువనగిరి :** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం మత్స్య అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.వేద మంత్రోచ్ఛరణల మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారికి పూజలు ఘనంగా నిర్వహించారు. రాత్రి 7గంటలకు శేష వాహన సేవ నిర్వహించనున్నారు. కాగా, ఆలయ మహా ఉద్ఘాటన తర్వాత రెండోసారి బ్రహ్మోత్సవాలు జరుగుతుండగా, ఈ నెల 21 వేడుకలు కొనసాగనున్నాయి.

## ఆకస్మిక తనిఖీ చేసిన ఏసిపి కృష్ణ




**టీ మీడియా, మార్చి 13, ఓదెల :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ని పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేసినారు పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ పరిధిలోగల గ్రామాల వివరాలను, కేసుల వివరాలను తెలుసుకొని సిబ్బందికి తగు సూచనలు చేశారు. కేసులపై జనాలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జనాలకు అవగాహన కల్పించాలని, సూచించడం జరిగింది.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష రద్దు చేసిన ఏపీ హైకోర్టు




**టీ మీడియా, మార్చి 13, అమరావతి :** 2018 గ్రూప్-1పై ఏపీ హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. గతంలో జరిగిన మెయిన్స్ పరీక్షను రద్దు చేసింది. పరీక్షను మరోసారి నిర్వహించాలని ఆదేశించింది. మెయిన్స్ జవాబు పత్రాలను పలుమార్లు మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధమని హైకోర్టు పేర్కొంది.2018లో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్‌ను ఏపీ హైకోర్టు రద్దు చేసింది. ప్రశ్నపత్రాల డిజిటల్ వాల్యుయేషన్‌పై పలువురు అభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పరీక్షను తిరిగి 6 నెలల్లో నిర్వహించాలని ఏపీ హైకోర్టు చెప్పింది. జులై 22, 2022లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2018 గ్రూప్-1 పరీక్షల ఫలితాలను ప్రకటించింది. అయితే ఆ తర్వాత డిజిటల్ వాల్యుయేషన్‌పై ఏపీ హైకోర్టులో పలువురు అభ్యర్థులు పిటిషన్ వేశారు. దీంతో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలను నిలిపివేశారు. జవాబు పత్రాల మాన్యువల్ మూల్యాంకనానికి తిరిగి రావాలని ఏపీపీఎస్సీని కోర్టు ఆదేశించింది. తాజాగా ఈ పరీక్షను రద్దు చేసిన ఏపీ హైకోర్టు మరో 6 నెలల్లో ఎగ్జామ్ పెట్టాలని చెప్పింది.

## ప్రజలకు సిసి కెమెరాల పై అవగాహన సదస్సు

### - ఆర్కేపి ఎస్సై రాజశేఖర్



**టీ మీడియా, మార్చి 13, రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ తిమ్మాపూర్ గ్రామపంచాయతీ 9 వ వార్డు నందు రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ అరికట్టవచ్చని తెలిపారు. ఒక సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానమని, కాలనీలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సీసీ కెమెరాల ద్వారా రికార్డు చేయబడి ఉంటాయని, అందువల్ల నేరలకు పాల్పడే వారికి శిక్ష విధించవచ్చని తెలిపారు. ప్రస్తుత సమాజంలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు సిసి కెమెరాలు లేని ఏరియాలో ఎక్కువగా దొంగతనాలు చేస్తున్నారని , వాటిని అరికట్టాలంటే కాలనీలో అందరూ ఒకరికొకరు సహకరించి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

